
# భారీ వర్షానికే అమీన్‌పూర్ జలదిగ్బంధం..






**రాత్రి కురిసిన భారీ వానకే గజగజ వణికిన కాలనీలు సెల్లార్లలో మునిగిన వాహనాలు, రోడ్లపై చెరువులు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యమా.. నాలాల ఆక్రమణల ప్రభావమా..**

**ప్రతి వర్షాకాలంలో పునరావృతమవుతున్న కష్టాలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు.**

**పటాన్‌చెరు/అమీన్‌పూర్, జూన్ 23 తెలుగు జ్యోతి**

అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం. ప్రజల జీవితాలను అతలాకుతలం చేసింది. గంటపాటు కురిసిన వానకే కాలనీలు జలమయం కావడం, రహదారులు చెరువులను తలపించడం, అపార్ట్‌మెంట్ సెల్లార్లు నీటమునగడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ప్రతి ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పుడల్లా ఇదే పరిస్థితి ఎదురవుతుండటంతో ప్రజలు అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరిట వేగంగా విస్తరిస్తున్న అమీన్‌పూర్ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన మాత్రం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షపు నీరు వెళ్లే మార్గాలు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, సహజ నాలాల ఆక్రమణలు పెరగడం వల్ల చిన్న వర్షానికే పరిస్థితి అదుపు తప్పుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నవ్య ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో జలసమాధి అయిన వాహనాలు.**

బీరంగూడ డివిజన్ పరిధిలోని నవ్య ప్రైడ్ అపార్ట్‌మెంట్ వద్ద వర్షపు నీరు భారీగా చేరి సెల్లార్ మొత్తం జలమయమైంది. సెల్లార్‌లో పార్క్ చేసిన 20కి పైగా ద్విచక్ర వాహనాలు, పలు కార్లు నీటిలో మునిగిపోయాయి. ఉదయం నిద్రలేచి చూసే సరికి సెల్లార్ మొత్తం నీటితో నిండిపోవడంతో నివాసితులు షాక్‌కు గురయ్యారు. వాహనాలను బయటకు తీసేందుకు గంటల తరబడి శ్రమించాల్సి వచ్చిందని, మరమ్మతుల కోసం భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని బాధితులు వాపోయారు. లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన వాహనాలు కళ్లముందే నీటిలో మునిగిపోతుండటం చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యామని వారు పేర్కొన్నారు. అపార్ట్‌మెంట్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ముందు డ్రైనేజీ సౌకర్యాలు ఉన్నాయా లేదా అనేది అధికారులు పరిశీలించారా? ప్రతి వర్షానికి ఇదే పరిస్థితి ఎదురవుతుంటే బాధ్యత ఎవరిది?" అని నివాసితులు ప్రశ్నిస్తున్నారు.

**కాలనీలన్నీ జలదిగ్బంధం**

అమీన్‌పూర్ సిఎంసీ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మీ మేడ్ హౌస్ కాలనీ, భరత్ నగర్, నరేంద్ర కాలనీ, లక్ష్మీనివాస్ కాలనీ, టీచర్స్ కాలనీ, బృందావన్ కాలనీ, కృష్ణ బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లన్నీ పూర్తిగా నీట మునిగిపోయాయి. కాలనీల్లోని అంతర్గత రహదారులు చెరువులను తలపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా ఇబ్బందులు పడ్డారు. చిన్నారులు పాఠశాలలకు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటిలో మాన్‌హోల్స్ ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో ప్రమాద భయం వెంటాడింది. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి కూడా నీరు చేరడంతో కుటుంబాలు రాత్రంతా నిద్ర లేకుండా గడపాల్సి వచ్చింది. వంటగదులు, గృహోపకరణాలు, ఫర్నిచర్ దెబ్బతినడంతో ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు చెబుతున్నారు. రామచంద్రపురం రోడ్ నంబర్-5 నుంచి బీరంగూడకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా నీటితో నిండిపోయింది. ఈ ప్రాంతంలో హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, వైర్లు ఉండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీటిలో విద్యుత్ లీకేజీ జరిగితే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వర్షపు నీటితో ప్రధాన రహదారులు మునిగిపోవడంతో ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల వాహనాలు నీటిలో నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గాలు నీటమునగడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా చేరుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు వాపోయారు.

**నాలాల ఆక్రమణలే ప్రధాన కారణమా..**

స్థానికుల అభిప్రాయం ప్రకారం వర్షపు నీరు వెళ్లే సహజ మార్గాలు గత కొన్నేళ్లుగా ఆక్రమణలకు గురవుతున్నాయి. చెరువులు, కుంటలు, నాలాల పరిధిలో నిర్మాణాలు పెరగడంతో వర్షపు నీరు వెళ్లేందుకు అవకాశం లేక కాలనీల్లోకి చేరుతోందని వారు పేర్కొంటున్నారు.
అభివృద్ధి పేరుతో అనుమతులు మంజూరు చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందుగా నీటి పారుదల వ్యవస్థలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పౌరసంఘాలు సూచిస్తున్నాయి. "ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య. అధికారులు వస్తారు, ఫొటోలు దిగుతారు, హామీలు ఇస్తారు. కానీ సమస్య మాత్రం అలాగే ఉంటుంది. తాత్కాలిక చర్యలతో కాలం గడపకుండా శాశ్వత పరిష్కారం చూపాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పునర్నిర్మించడం, ఆక్రమణలకు గురైన నాలాలను వెంటనే గుర్తించి స్వాధీనం చేసుకోవడం, వర్షపు నీటి నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం, సమస్యాత్మక ప్రాంతాల్లో అత్యవసర చర్యలు చేపట్టడం ద్వారా మాత్రమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ అమీన్‌పూర్ ప్రజలు భయపడే పరిస్థితి మారాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎక్స్‌పైరీ వాటర్ బాటిళ్లపై ఎఫ్ ఐ ఆర్.. ఫైర్ ( ఎన్ ఓ సి ) లేని ఆసుపత్రిపై ఎందుకు మౌనం?

**ప్రజల ప్రాణ భద్రత విషయంలో ద్వంద్వ వైఖరా అంటూ స్థానికుల ప్రశ్నలు**

**ఎక్స్‌పైరీ వాటర్ బాటిళ్లపై వెంటనే కేసు..**

**ఆసుపత్రి భద్రతపై ఎందుకు చర్యలు లేవు?**

**ఫైర్ (ఎన్ ఓ సి ) లేకుండా ఆసుపత్రి నిర్వహణ..**

**ఆర్‌టీఐలో వెలుగులోకి వచ్చిన నిజాలు**

**"పబ్లిక్ సేఫ్టీ" ఒకచోట వర్తిస్తే.. మరోచోట ఎందుకు కాదు?**

**జగద్గిరిగుట్ట పోలీసుల స్పందనపై చర్చ**


**సమగ్ర విచారణ చేసి వాస్తవాలు వెల్లడించాలంటూ ప్రజల డిమాండ్**

**తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట : జూన్ 23**

జీడిమెట్ల ప్రాంతంలో గడువు ముగిసిన వాటర్ బాటిళ్ల విక్రయంపై పోలీసులు వేగంగా స్పందించి భారతీయ న్యాయ సంహిత ( బి ఎం ఎస్ ) సెక్షన్ 275 కింద కేసు నమోదు చేయగా, ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన మరో కీలక అంశంలో మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాకపోవడం పలు అనుమానాలకు, ప్రశ్నలకు దారితీస్తోంది. ఆర్‌టీఐ ద్వారా లభించిన సమాచారం ప్రకారం కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలో ఉన్న కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెల్లుబాటు అయ్యే ఫైర్ సేఫ్టీ ఎన్‌ఓసీ ( ఎన్ ఓ సి ) లేదని సంబంధిత శాఖ వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆసుపత్రి నిర్వహణపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందినా, ఇప్పటివరకు కేసు నమోదు కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**పోలీసుల స్పందన ఇదేనా?**

ఈ విషయమై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన ఫిర్యాదుదారులకు, "ఫైర్ డిపార్ట్‌మెంట్ ఉన్నప్పుడు అది వారి పరిధిలోని అంశం. సంబంధిత శాఖలు, జీహెచ్‌ఎంసీ అధికారులను సంప్రదించండి" అని సూచించినట్లు సమాచారం.
అయితే ఇదే సమయంలో గడువు ముగిసిన వాటర్ బాటిళ్ల విక్రయ వ్యవహారంలో పోలీసులు స్వయంగా కేసు నమోదు చేయడాన్ని స్థానికులు ప్రస్తావిస్తున్నారు.



Police Complaint – Public Safety Violation

To
The Station House Officer (SHO)
Jagathgirigutta Police Station
Cyberabad Commissionerate
Hyderabad, Telangana

Date: 11/03/2026

Subject: Complaint regarding operation of hospital without fire safety permission and endangering public safety.

Respected Sir,

I, Sonu Kumar Jha, resident of 4-55-64/3, Ringh Basthi, Jagathgirigutta, Hyderabad, Telangana – 500037, respectfully submit this complaint for your kind consideration.

Through an application filed under the Right to Information (RTI) Act, 2005, I obtained information regarding Care and Cure Multi-Speciality Hospital located at 1st Phase, Allwyn Colony, Kukatpally, Medchal-Malkajgiri District, Hyderabad. In the RTI reply received from the concerned authority, it has been stated that the hospital does not possess valid fire safety permission / fire NOC from the Fire Department.

Despite the absence of mandatory fire safety clearance, the hospital is reportedly functioning and providing medical services to the public. This situation poses a serious threat to the life and safety of patients, attendants, staff, and the general public in case of any fire emergency.

I have already taken the following steps in the interest of public safety:
1. Filed an RTI application and received a reply confirming absence of fire permission.
2. Submitted a written complaint to the District Medical & Health Officer (DMHO), Medchal-Malkajgiri.
3. A newspaper article has been published raising public safety concerns.
4. Filed a follow-up RTI regarding action taken.

Operating a hospital without proper fire safety clearance appears to be a violation of the provisions of the National Building Code of India, the Telangana Fire Service Act, 1999, and may also attract penal provisions under the Indian Penal Code, including:
• Section 268 – Public nuisance
• Section 336 – Act endangering life or personal safety of others
• Section 188 – Disobedience to order duly promulgated by a public servant

In view of the above facts, I request your office to:
1. Register this complaint and conduct an inquiry into the matter.
2. Verify whether the hospital is operating without mandatory fire safety clearance.
3. Take appropriate legal action against the responsible persons if violations are found.
4. Ensure necessary action to prevent risk to public life and safety.

I am submitting this complaint in good faith and in the interest of public safety and welfare. Copies of RTI reply and other supporting documents can be provided if required.


Thanking you,
Yours faithfully,

POLICE STATION ... CYBERABAD ... JAGADGIRIGUTTA

ఫుడ్ సేఫ్టీ అంశాలను పర్యవేక్షించడానికి ప్రత్యేక శాఖ ఉన్నప్పటికీ, ప్రజారోగ్య భద్రత దృష్ట్యా పోలీసులు కేసు నమోదు చేసినప్పుడు, ప్రజల ప్రాణాలకు నేరుగా ముప్పు కలిగించే అవకాశం ఉన్న ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనల విషయంలో ఎందుకు అదే ప్రమాణాలు అమలు కావడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

"అక్కడ పబ్లిక్ సేఫ్టీ పేరుతో కేసు నమోదు చేశారు. ఇక్కడ కూడా ప్రజల ప్రాణ భద్రత అంశమే. మరి ఈ విషయంలో ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు కావడం లేదు? బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు.
ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలు, ఆసుపత్రుల భద్రతా ప్రమాణాలు, సంబంధిత అధికారుల బాధ్యతలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## అమీన్పూర్‌లో స్పెషల్ ట్రాఫిక్ డ్రైవ్ హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరిక



**అమీన్పూర్, జూన్ 23: తెలుగు జ్యోతి**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమీన్పూర్ సీఎంసీ పరిధిలో ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌కు ఆర్‌సీ పురం ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లన్న నాయకత్వం వహించారు. తనిఖీల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు చలాన్లు విధించారు.
అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) ప్రమాదకరమని, అటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ మల్లన్న హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మల్లన్న మాట్లాడుతూ, "ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి" అని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. రానున్న రోజుల్లో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ యాదవ్ నియామకం..

**శాలువాలతో సత్కరించిన బేరి రామచంద్ర యాదవ్, గొల్ల ప్రసాద్ యాదవ్..**





**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి జూన్ 23:**

బీసీ నాయకుడు సీనియర్ బిజెపి లీడర్ ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ ని బిజెపి ఓబీసీ జిల్లామోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు నియమించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానం చేసిన తెలంగాణ బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్ ప్రముఖ బీసీ సీనియర్ నాయకులు గొల్ల ప్రసాద్ యాదవ్. ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ బీసీ సీనియర్ నాయకులు బిజెపిలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకం జరిగినందున బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ సీనియర్ నాయకులు గొల్ల ప్రసాద్ యాదవ్, మధు, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇకముందు మంచి పదవులు పొంది బీసీ కులాలకు సేవ చేయాలని కేంద్ర ప్రభుత్వం బిజెపిఉంది కాబట్టి 132 బీసీ కులాలకు సామాజిక న్యాయపరంగా విద్యా ఉద్యోగం ఉపాధి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వృత్తుల ఫళంగా మరియు సబ్సిడీ లాంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర బీసీ కులాలకు ఎస్సీ ఎస్టీ కులాలకు న్యాయంగా సహాయం చేయాలని బేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ బీసీలు సహకరించాలని బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అని డిక్లేర్ కూడా చేసింది 50 శాతం పైన ఉన్న మనకు తప్పక న్యాయం జరుగుతుందని నా శక్తి కొలది కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా బీసీ కుల సంఘాల నాయకులకు ముఖ్య కార్యకర్తలకు గంగారంలోని భూమి బాంకేట్ ఫంక్షన్ హాల్ లో 24 జూన్ 2026 సాయంత్రం 6 గంటలకు సమావేశం చేసి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని పిలిపించుకొని బీసీల సమస్యలు తెలియజేయడానికి నిశ్చయించుకోవడం జరిగింది. బీసీ కులాల సమస్యల గురించి అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిజెపి అధ్యక్షుల వారికి పెద్దలకు మెమొరండం సమర్పించడానికి నిశ్చయించడం జరిగింది. అన్ని బీసీ కులాల సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సుడా చైర్మన్ ను దుస్సాలువతో సన్మానించి న "కే ఎం ఆర్"





జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు (కే ఎం ఆర్)

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం: శ్రీకాకుళం జనసేన పార్టీ నాయకులు సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ కి జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ సభ్యునిగా మరియు విజయనగరం సమాచార సేకరణ కమిటీ పరిశీలకునిగా నియమించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు (కేఎంఆర్) ఈరోజు శ్రీకాకుళం జిల్లా సుడా కార్యాలయంలో జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి

# బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం కేటీఆర్

**మియాపూర్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు**
**ఎస్ఐఆర్‌పై శ్రేణులకు దిశానిర్దేశం**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :23 జూన్ :

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ కూడా హాజరయ్యారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, బూత్ స్థాయి సమన్వయం వంటి అంశాలపై పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు హక్కులను పరిరక్షించేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా చూడాలని



సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన



కోరారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల విశ్వాసమే బీఆర్ఎస్ బలం కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

## కొత్తూరు అండర్ పాస్ ను పరిశీలించినలి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 23

వర్షాకాలంలో అండర్ పాస్ లో నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సూచించారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో అండర్ పాస్ ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి,డిసిపి శిరీష రాఘవేందర్,ఏసీపీ లక్ష్మీనారాయణ,సిఐలు నరసయ్య,శంకరయ్య తో కలిసి పరిశీలించి నేషనల్ హైవే అడ్వైజర్ భాను ప్రకాష్ కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ.. వర్షాకాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్పాస్ లో నీరు నిలవకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని కమిషనర్ తరుణ్ జోషి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యశిలారెడ్డి,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వెనుక స్కాం- కేటీఆర్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు.మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.

## శ్రీనివాసులగూడలో హైమాస్ట్ లైట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 23

నందిగామ మండలం శ్రీనివాసులగూడ గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. గ్రామంలో రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించాలనే ఉద్దేశంతో ఈ హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవంలో శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ కృష్ణయ్య,మొదల్లగూడ సర్పంచ్ అరుణ రాజు,మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, శ్రీనివాసులగూడ మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న మాదవి రవీందర్,ఉపసర్పంచులు మొదల్లగూడ విక్రమ్ రెడ్డి,మామిడిపల్లి రాజు,ఈదులపల్లి సంధ్య శేఖర్,మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,వార్డు మెంబర్లు బిఆర్ఎస్ నాయకులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల ఒత్తిడితో విద్యార్థుల ఇబ్బందులు..? చంపాపేట్ నారాయణ కాలేజీపై తల్లిదండ్రుల ఆందోళన




**ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వసూళ్ల పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, చంపాపేట్‌లోని నారాయణ కాలేజీపై కూడా పలువురు తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.**

హైదరాబాద్ తెలుగు జ్యోతి న్యూస్

కాలేజీ ప్రిన్సిపల్ శ్రీకాంత్ రెడ్డి, డీన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఫీజుల చెల్లింపుల విషయంలో విద్యార్థులపై అనవసర ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఫీజు బకాయిల పేరుతో విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, రూ.10,000 ఫీజు చెల్లిస్తేనే బస్ పాస్ సంతకం ఫారమ్ అందిస్తామని విద్యార్థులకు చెప్పి, వారి ద్వారా తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయంలో ఫీజుల అంశాన్ని పదేపదే ప్రస్తావించడం వల్ల వారి మనోధైర్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యను సేవగా భావించాల్సిన విద్యాసంస్థలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరుతున్నారు.అంతేకాకుండా, ఫీజుల వసూళ్ల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి అవమానకర పరిస్థితులు తలెత్తకుండా చూడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు స్పందించి, ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు. "ఫీజుల వసూళ్లు నిబంధనల మేరకు జరగాలి. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించే విధంగా ఎలాంటి చర్యలు ఉండకూడదు. విద్యార్థుల సంక్షేమం, గౌరవం కాపాడటం ప్రతి విద్యాసంస్థ బాధ్యత" అని విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.గమనిక: పై కథనం తల్లిదండ్రులు మరియు విద్యార్థులు చేస్తున్న ఆరోపణల ఆధారంగా రూపొందించబడింది. సంబంధిత వ్యక్తులు లేదా కాలేజీ యాజమాన్యం స్పందన, అధికారిక విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు నిర్ధారించబడతాయి

## ప్రచారంలో కాదు కష్టాల్లో అండగా నిలుస్తాం బి ఆర్ ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.





**కాంగ్రెస్కు షాక్ 50 మంది యువకులు బిఆర్ఎస్ లో చేరిక.**
**గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ 23 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

యువతను ఎన్నికల ప్రజానికి మాత్రమే పరిమితం చేయకుండా, కష్టసుఖాల్లో అండగా నిలవడమే నిజమైన నాయకత్వం లక్షణమని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో సోమవారం సాయంత్రం బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## డాక్టర్ సేవా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా దా నివాళులు అర్పించిన రాజేశ్వరరావు దేశ్పాండే.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 23,
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి, నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో, నిర్వహించిన భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి, చెట్లు మొక్కలు నాటిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓదెల మాణిక్ రావు, మందులు నాగరాజు, దోమల విజయ్ కుమార్, వాసు, అమ్రోది ఎల్లయ్య, కొత్తపల్లి జోష్నా, శ్రీకాంత్, శివశంకర్, పవన్, రాస్తా జిల్లా మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. భవిష్యత్తును కాపాడుకోండి

**కొత్తూరులో భారీ డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ, అవగాహన సదస్సు**
**"డ్రగ్స్ వద్దు.. జీవితమే ముద్దు" సీఐ నర్సయ్య**
తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 23




యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగుతుందని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో ఆయన ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు.. జీవితమే ముద్దు" అనే నినాదంతో భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ నర్సయ్య, విద్యార్థుల జీవితంలో చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. డ్రగ్స్, మద్యం, ధూమపానం వంటి వ్యసనాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ అనేవి వివిధ రకాల మొక్కల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలని, గంజాయి, కోకేయిన్, పొగాకు వంటి మత్తు పదార్థాలు మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ప్రజలతో కలిసి డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ ద్వారా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో మయూరి నగర్ సమస్యలపై సమీక్ష

తెలియగుజ్యోతి శేరిలింగంపల్లి :23 జూన్ :




మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం భాగంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన (ఐఏఎస్), డీసీ బాలకృష్ణ, తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సిఎంసీ పలు విభాగాల అధికారులు, కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నేతృత్వం వహించారు.
ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం ద్వారా కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనులను ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
మయూరి నగర్ కాలనీలో పార్కును అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అలాగే మియాపూర్ వార్డ్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, సీసీ రోడ్లు, రోడ్ల మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నాలాల విస్తరణ పనులు చేపట్టి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సూచించారు. ప్రతి కాలనీలో పార్కుల అభివృద్ధి, సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రజలు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సంరక్షించుకోవాలని, తడి చెత్త -- పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. కాలనీల్లో చెత్తను సకాలంలో తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను కోరారు. మియాపూర్ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ హాస్పిటల్ లో అత్యధిక 20 పడకల ఐసీయూను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ.


**టీజీఐ ఐ సీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి.**
తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 23 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి పట్టణం, బాలాజీ హాస్పిటల్ లో అత్యధిక 20 పడకల ఐ సీ యూ ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి. గతంలో 9 ఐసీయూ పడకల ఆస్పత్రి కొనసాగించారు. ప్రస్తుతం అత్యాధునిక అధునాతనమైన సేవలు అందించడానికి 20 పడకలతో ఐసీయూ ఆసుపత్రి సేవలు అందించుటకు ముందుకు వచ్చింది. డాక్టర్ శ్రీధర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ సంగారెడ్డి పట్టణంలో సుమారుగా 35 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలో శ్రీధర్ సీనియర్ సర్జికల్ డాక్టర్ గా పేరు ఉన్నది. దామోదర్ రాజనర్సింహ రాష్ట్రమంత్రి మాట్లాడుతూ 20 పడకల ఐసీయూ ఆస్పత్రి పునర్ ప్రారంభించడంలో భాగంగా వారు డాక్టర్ శ్రీధర్ ను మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యమైన మెరుగైన చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో , టీ జీ ఐ ఐ సీ చైర్పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, మరియు డాక్టర్ శ్రీధర్ బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, మరియు డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏండ్ల సమస్యకు చెక్... అయ్యప్ప కాలనీలో విద్యుత్ టవర్ తొలగింపు గ్రామ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 23



నాలుగు దశాబ్దాలుగా కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్యకు సీ.డీ తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ పరిష్కారం చూపించారు. దీంతో అయ్యప్ప కాలనీ వాసులు సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నందిగామ మండల పరిధిలోని సీ.డీ తాండ పంచాయతీ అయ్యప్ప కాలనీలో సుమారు 40 ఏళ్ల క్రితం రోడ్డుకు అడ్డంగా 33 కేవీ విద్యుత్ టవర్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని కాలనీ వాసులు తెలిపారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ టవర్ స్తంభాన్ని తొలగించేలా చర్యలు చేపట్టారు. దీంతో కాలనీలో రాకపోకలు సులభతరమయ్యాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి తమ ఇబ్బందులను తొలగించిన సర్పంచ్ గబ్రు చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.

## తిమ్మాపూర్ రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా ప్రారంభం



**రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులపై అవగాహన కల్పించిన అగ్రికల్చర్ ఏవో గోపాల్**
తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 23

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ రైతు వేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి గోపాల్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మేళాలో వివిధ రకాల పంటల విత్తనాలు, ఎరువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతులకు వరి సన్న రకాలైన ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715, బీపీటీ-5204 విత్తనాలతో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. అధికారులు మాట్లాడుతూ, జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా విత్తనాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి, తమ భూములకు అనుకూలమైన అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సుమిత్ర మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మైసగల్ల శ్రీరాములు, గోనెల ఆంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమీన, నిఖిల్, విత్తన డీలర్లు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుగా శ్రీధర్ మహేంద్ర నియామకం.

**శ్రీధర్ మహేంద్రను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నియమించిన ఆర్ కృష్ణయ్య.**
తెలుగు జ్యోతి న్యూస్ జోన్ 23 సంగారెడ్డి రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్రీధర్ మహేందర్ కు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఆర్ కృష్ణయ్య శ్రీధర్ మహేంద్ర కు నియామక పత్రం అందజేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి , వారి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేప పథకాలు ప్రతి బీసీ కుటుంబానికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, సి, కృష్ణమూర్తి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పాటిల్, ముదిరాజ్ సంఘం నాయకులు గుండు వంశీ శ్రీధర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చేగూరులో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి 41వ రోజు మండల పూజోత్సవాలు



**పాల్గొన్న కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్‌లి,**

నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం నిర్వహించిన మండల పూజోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కరుణాకర్ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విటల్ ముదిరాజ్, నందిగామ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్, సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, బుగ్గ సాలయ్య, గొర్లపల్లి అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ సియెట్ మర్రెడ్డి, బలిజ సతీష్, బియ్యని వీరేందర్, పబ్బె శ్రీశైలం, అన్నారం నర్సిమ, పబ్బె రవి, బుగ్గ శ్రవణ్, కోమటి లక్ష్మయ్య అలాగే వార్డు సభ్యులు మాన్క సురేష్, కావలి భీమయ్య, సోలిపేట శ్రీనివాస్, ఎండి ఖలీద్, పబ్బె శేఖర్, పబ్బె ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, రాయపు రెడ్డి పాల్గొన్నారు. చేగూరు భజన మండలి సభ్యులు కావలి నర్సిమ, మంగలి చంద్రమౌళి, నెంబర్ జంగయ్య, సోలిపేట నర్సిమ, మంగలి రాజు, మంగలి గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.8 కోట్లతో అక్కివేణిగూడ రెడ్డిపాలెం కమాన్ సీసీ రోడ్డు పనులకు ప్రారంభించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్



కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేణిగూడ నుంచి రెడ్డిపాలెం కమాన్ వరకు రూ.8 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ గ్రామస్తులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీర్లగూడెం మహేష్ గౌడ్, అక్కివేణిగూడ రాజు, యాదయ్య, డాక్టర్ ప్రకాష్, దేవయ్య, సురేష్, రమేష్, బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో పొంగుతున్న మురికి కాలువ - కాలనీవాసుల ఆవేదన

తెలుగు జ్యోతి అమీన్ పూర్ తెల్లాపూర్, జూన్ 23



: అంబేద్కర్ కాలనీలో మురికి కాలువ పొంగి వారం రోజులుగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో చుట్టుపక్కల ఇళ్లలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, తక్షణం స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. దోమల బెడద, అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223